గడిపె లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

మృతుల కుటుంబాలకు పరామర్శ

హుస్నాబాద్‌టౌన్, మార్చి 15: పట్టణం లోని పలు కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పరామర్శిం చారు. పట్టణంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డెపల్లి వెంకటరమణ కూతురు శ్రీజ ఇటీవల మృతిచెందగా ఆమె మృతికి గల కార ణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 19వ వార్డులోని గడిపె లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయి లేని అనిత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ చిట్టి గోపా ల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధూ కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ చంద్రయ్య, కౌన్సిలర్లు గోవిందు రవి, హరీశ్, భాగ్యారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి కేంద్ర నిధులు మంజూరు

సిద్దిపేట/హుస్నాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): జిల్లాలో రాష్ట్ర రహదా రుల విస్తరణ, ఆధునీకీకరణ పనుల కోసం కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదా రుల మంత్రిత్వ శాఖ నిధులు మంజూరు చేసింది. సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్‌ఎఫ్‌ఐ) కింద ఈ నిధులు కేటాయిం చింది. దీనివల్ల స్థానిక పర్యాటకం, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుం దని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడం, రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం వల్ల కొత్త ఉద్యోగావకాశాలు కూడా లభిస్తా యని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా నర్సాపూర్‌లో హత్నూర్ క్యారేజ్‌గేట్, దౌల్తాబాద్–చిట్కుల్ రోడ్డు, ఓల్డ్ సంగారెడ్డి–నాందేడ్– అకోలా రోడ్డు డబుల్ లేన్ రోడ్లుగా అభివృద్ధి చేస్తారు.

రోడ్డు విస్తరణకు రూ.50కోట్ల నిధులు

హుస్నాబాద్ నియోజకవర్గంలోని రెండు ప్రధాన రోడ్ల విస్తరణ పనుల కోసం రూ.50కోట్ల నిధులు మంజూరైనట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. సెంట్రల్ రోడ్ రిలీఫ్ ఫండ్ కింద ఈ నిధులు మంజూ రైనట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణం నుంచి అక్కన్నపేట మండలం రామవరం గ్రామం వరకు 11.5కి.మీ.ల పొడవుగల రోడ్డు విస్తరణకు రూ.25కోట్లు, అక్కన్నపేట మండలం అంతకపేట నుంచి భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వరకు 10కి.మీ.ల పొడవు గల రోడ్డు విస్తరణకు రూ. 25కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. రాష్ట్రవ్యా ప్తంగా మొత్తం 31 రోడ్ల విస్తరణకు నిధులు రాగా, ఇందులో రెండు రోడ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి మంజూరు కావడం హర్షణీయమన్నారు.

రైతుల ఆక్రందనలు పట్టని కాంగ్రెస్ సర్కారు

గోదావరి జలాలున్నా సమ్మక్క బ్యారేజ్‌లో లిఫ్ట్ చేయడం లేదు

- అహంకార పూరితంగా వ్యవహరిస్తే సహించం
- మా ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నరు
- తాను తెచ్చిన నిధులకు కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు
- తపాస్‌పల్లి, లద్నూర్ రిజర్వాయర్లకు నీటిని పంపింగ్ చేయాలని అధికారులకు ఫోన్
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, మార్చి 15: రైతులంటే కాంగ్రెస్ సర్కారుకు అలుసుగా మారిందని, ఎన్నికల ముందుకు అబద్ధాలు ప్రచారం చేసి ఓట్లు వేయించుకుని అధికార పీఠంపై కూర్చోగానే అన్నదాతల ఆక్రందనలు సర్కారు పెద్దల చెవులకు ఎక్కడం లేదని ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చేర్యాల మున్సిపాలిటీతో పాటు మండలం లోని ముస్త్యాలలో పర్యటించారు. చేర్యాలలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమ్మక్క బ్యారేజ్‌లో గోదావరి జలాలు ఉన్నా యని, వాటిని వెంటనే లిఫ్ట్ చేసి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేయాలని, అక్కడ నుంచి బొమ్మకూరుకు నీటిని పంపించి వెంట నే మద్దూరు మండలంలోని లద్నూర్, కొము రవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయ ర్లకు నీటిని పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏరోజూ పంటలు ఎండిపోనియ్య లేదని, కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పంటలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ నాయకులకు కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టుకు తేడా తెలియదన్నారు. దేవాదుల వద్ద గోదా వరి జలాల లభ్యత పుష్కలంగా ఉందని, వెంటనే అధికారులు నీటిని లిఫ్ట్ చేయాలని సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. రైతులకు ఇప్పటి వరకు రైతుబంధు సాయం అందలేదని, రూ.2లక్షల రుణమాఫీ హామీ అటకెక్కించా రని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాల వద్ద ప్రజాప్రతినిధులను ప్రొటోకాల్ పాటించ కుండా అవమానిస్తున్నారని, దానిని మాను కోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంజయ్య, గద రాజు చందు, అకుల రాజేశ్‌గౌడ్, బీరెడ్డి ఇన్నారెడ్డి, మంచాల కొండయ్య, బూరగోని తిరుపతిగౌడ్, సిద్దిరాములు ఉన్నారు.

చేర్యాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల, ముస్త్యాల గ్రామాల్లో పర్యటించారు. సీడీపీ నిధులు నుంచి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10లక్షలతో తూర్పు గుంటూరుపల్లి రోడ్డు నుంచి వైశ్య వైకుంఠధామం వరకు వెల్లే సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు రూ.10 లక్షల వ్యయంతో నాలుగో వార్డులో నిర్మించే సీసీ రోడ్డు పనులను ప్రారం భించారు. అనంతరం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావును, చర్చ్ ఫాస్టర్ మోజస్‌పాల్‌ను పరామర్శించారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నేతి నారాయణపై పలువురు దాడి చేసిన ఘటనలో తీవ్ర ఆందోళనలో ఉన్న ఆయన్ని ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం ముస్త్యాల బీఆర్‌ఎస్ మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు పెద్దింటి కౌసల్యను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వుల్లం పల్లి కరుణాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెదు తల ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ యేనుగుల దుర్గయ్య, కొంగరి గిరిధర్ పాల్గొన్నారు.

ఆర్‌ఐ, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 15: ఆర్‌ఐ, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవా లని శుక్రవారం కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి గ్రామస్తులు తహసీల్ కార్యాల యంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కొండపాక మండలంలోని మర్పడగా రెవెన్యూ పరిధిలోని ఖమ్మంపల్లి సర్వేనంబర్ 1061లో కబ్జాకు గురైన 130 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామ అవసరా లకు కేటాయించాలని కొంతకాలంగా ఖమ్మంపల్లి ఎంపీటీసీ యాదగిరి ఆధ్వ ర్యంలో తహసీల్, ఆర్డీవో కార్యాలయంతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఉన్నతా ధికారులు ఆదేశించినప్పటికీ ఆర్‌ఐ, సర్వే యర్ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్ర మంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా నర్సయ్య

చేర్యాల, మార్చి 15: గజ్వేల్–ప్రజ్ఞా పూర్ మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్యకు చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా ఫుల్ అడి షనల్ చార్జి (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగిం చారు. గతంలో విధులు నిర్వహించిన రాజేంద్రకుమార్ నిజామాబాద్ కార్పొరేష న్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపల్ కమిషనర్ టి.రమేశ్‌ను చేర్యాల కమిషన ర్‌గా సంబంధిత అధికారులు నియమిం చారు. కాగా నస్పూర్ మున్సిపాలిటీలో పలు ఇంటి నిర్మాణ అనుమతి విషయంలో టి.రమేశ్‌ను సంబంధిత అధికారులు ఇటీ వల సస్పెండ్ చేశారు. దీంతో చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.ప్రభాకర్‌కు బుధ వారం కమిషనర్ బాధ్యతలు అప్పగిం చారు. ఆయన కమిషనర్ బాధ్యతలు స్వీక రించి 24గంటలు దాటకముందే గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు చేర్యాల కమిషనర్ బాధ్యతలు అప్పగించడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నోటిఫికేషన్ విడుదల

సిద్దిపేట టౌన్, మార్చి 15 : జిల్లాలోని ఐదు ఆలయాల పునర్నిర్మాణ(రెనోవేషన్) కమిటీలు ఏర్పాటు చేసేందుకు దేవాదాయ ధర్మాదాయశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందని సిద్దిపేట వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో విశ్వనాథశర్మ, కోటిలింగేశ్వర ఆలయ ఈవో రవికుమార్ శుక్రవారం తెలి పారు. జిల్లా కేంద్రంలోని ఉమా పార్థివకో టిలింగేశ్వరస్వామి, లక్ష్మీ పద్మావతి వేంకటే శ్వరస్వామి దేవాలయం, జగదేవ్‌పూర్‌లోని కొండ పోచమ్మ దేవాలయం, పొట్లపల్లి స్వయంభురాజేశ్వరస్వామి ఆలయం, రెగు లకుంట మల్లిఖార్జునస్వామి ఆలయాల పునర్నిర్మాణ కమిటీల ఏర్పాటుకు ప్రభు త్వం నోటిఫికేషన్‌ను జారీ చేసిందన్నారు.

మందుబాబులకు కౌన్సెలింగ్

సిద్దిపేట టౌన్, మార్చి 15: మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సూచించారు.ట్రాఫిక్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపిన 69 మంది మందుబాబులను పట్టుకు న్నారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్ ఆవర ణలో మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వ హించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీ సులు,వాహనదారులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవండి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 15: తల్లిదం డ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని హుస్నాబాద్ ఎస్సై మహేశ్ అన్నారు. పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం సైబర్‌నేరా లపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ విజయ్‌రెడ్డి, షీటీమ్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

దళిత బహుజనులకు న్యాయం చేస్తాం

సిద్దిపేట అర్బన్, మార్చి 15: దళిత బహుజనులకు న్యాయం చేస్తామని జాతీ య ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామ చందర్ తెలిపారు. శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్‌గా నియమితులై తొలిసారిగా తన సొంత గ్రామం పెద్దపల్లికి వెళ్తున్న క్రమంలో సిద్దిపేట పట్టణంలోని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లారు. కార్యక్రమంలో పలువురు బీఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

మిరుదొడ్డి (అక్బర్‌పేట–భూంపల్లి), మార్చి 15 : అక్బర్‌పేట–భూంపల్లి మండ లంలోని భూంపల్లి జడ్పీ పాఠశాలకు శుక్ర వారం గ్రామ మాజీ వార్డు సభ్యులు నర్సిం హులు, లెనిన్, రాజు సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ.10 వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు రాజేందర్, వెంకట్‌రెడ్డి యాదయ్య పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

వర్గల్, మార్చి 15: టెన్త్‌లో మెరుగైన ఫ లితాలు సాధించాలని వర్గల్ మాజీ ఎంపీపీ రంగారెడ్డి విద్యార్థులను కోరారు. శుక్ర వారం నెంటూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజే శారు. హెచ్ఎం కనకరాజు, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ మహబూబ్, కె.స్వామి, పి.కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉద్యాన యూనివర్సిటీ వీసీ నీరజా ప్రభాకర్, వర్సిటీ అధికారులు, ప్రొఫెసర్లు

మానసిక స్థైర్యానికి ఫిజికల్ ఫిట్‌నెస్ అవసరం

ములుగు, మార్చి 15 : మానసిక స్థైర్యానికి ఫిజికల్ ఫిట్‌నెస్ అవసరమని ఉద్యాన విశ్వవి ద్యాలయం వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ములుగులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యా లయం, అటవీ కళాశాల పరిశోధన కేంద్రంతో కలిసి నిర్వహించిన మూడో అంతర్ కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీ లకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిజికల్ ఫిట్‌నెస్‌తో శారీరక, మానసిక ఆరోగ్యం ముడిపడి ఉన్నదన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ భగ వాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ రాజశేఖర్, విద్యార్థి వ్యవహారాల డీన్ విజయ, అటవీ కళాశాల అసోసియేట్ డీన్ వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ అసోసియేట్ డీన్లు ప్రశాంత్, చీనా, సైదయ్య, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

నూతన భవనంలో వసతులు కల్పించండి

హుస్నాబాద్, మార్చి 15: హుస్నాబా ద్‌లో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళా శాల భవనంలో కనీస వసతులు లేకపోవ డంతో విద్యార్థులు, అధ్యాపకులు అందులోకి వెళ్లడానికి జంకుతున్నారని, వెంటనే అధికా రులు స్పందించి భవనంలో వసతులు కల్పిం చాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న డిగ్రీ తరగతులు రేకుల షెడ్లు, చెట్లకిందే జరుగుతున్నాయని, కొత్తగా భవనం నిర్మాణం చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు అందులోకి మారేందుకు అధి కారులు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. కొత్త భవనంలో కనీసం బోరు బావి లేదని, దీంతో తాగునీరుతో పాటు టాయిలెట్ల నిర్వహణ ఎలా సాధ్యమవుతుం దని ప్రశ్నించారు. గదుల్లో కరెంట్ సౌకర్యం లేదన్నారు. వర్షం పడితే భవనం చుట్టుపక్కల మోకాలు లోతు దిగబడే పరిస్థితి ఉంద న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యా పకులు, సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి అసౌకర్యంగా ఉన్న భవనంలోకి మారా లని ఆదేశాలు జారీచేయడం సరికాదన్నారు. వెంటనే మంత్రి, కలెక్టర్ స్పందించి తాగు నీరు, కరెంట్, ఇంటర్‌నెట్, రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సై తోట మహేశ్ ఆందోళన వద్దకు చేరుకొని సమ స్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్ప డంతో ఆందోళన విరమించారు. కార్యక్ర మంలో ఏబీవీపీ నాయకులు సావుల ఆదిత్య, రాకేశ్, రాజేశ్, చరణ్, రాహుల్, శ్వేత, తేజస్విని, మణిదీప్, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

జడ్జి ప్రియాంకను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మహతి సభ్యులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గజ్వేల్, మార్చి 15: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. శుక్రవారం పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మహతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్స వానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. మహిళలంతా ఏకతాటిపైకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినంద నీయమన్నారు. అనంతరం జడ్జి ప్రియాంక, సీనియర్ బ్యూటీషియన్ సునీతారెడ్డిని సన్మా నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, లయన్స్ క్లబ్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ లక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మహతి అధ్యక్షురాలు సుమలత, సభ్యులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ సునీతారెడ్డిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మహతి సభ్యులు

వివరాలు నమోదు చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 15: గ్రామాభివృద్ధి సూచిక(పీడీఐ) వెబ్‌సైట్‌లో 29 శాఖల వివరాలను నమోదు చేయాలని హుస్నాబాద్ డివిజన్ పంచాయతీ ఆఫీసర్(డీఎల్‌పీవో) వెంకటేశ్వర్లు అన్నారు. శుక్ర వారం మద్దూరు మండల పరిషత్ కార్యాల యంలో పీడీఐ రిపోర్టులపై పంచాయతీ కార్య దర్శులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు

వంటగది నిర్మాణానికి భూమి పూజ

దుబ్బాక టౌన్, మార్చి 15: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డులో ప్రాథమిక పాఠశాల వంట గది నిర్మాణానికి శుక్రవారం కౌన్సిలర్ దేవలక్ష్మీ సంజీవరెడ్డితో కలిసి చైర్‌పర్సన్ గన్నె వనిత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని పాఠశా లల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కొండల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయ కులు రవి, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్, కౌన్సిలర్

బీజేపీ కుట్రతోనే కవిత అరెస్టు

గజ్వేల్, మార్చి 15: ఎమ్మెల్సీ కవితను బీజేపీ కుట్రపూరితంగానే అరెస్టు చేయిం చిందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రాజు రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ కక్షపూరితంగా వ్యవహరిస్తూ బీజేపీ ప్రభుత్వం కవితను అరెస్టు చేయించింద న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధికోసమే బీజేపీ ఇలాంటి చర్యలకు దిగజారుతుంద న్నారు. తెలంగాణలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్‌ఎస్‌కే అధిక స్థానాలు అప్పగిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

బెజ్జంకి, మార్చి 15: బీఆర్‌ఎస్, బీఎస్పీ కూటమి భయంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రపూరితంగా ఎమ్మెల్సీ కవితను ఈడీ చేత అరెస్ట్ చేయించడం అప్రజాస్వా మికమని బీఎస్పీ మానకొండూరు నియో జకవర్గ ఇన్‌చార్జి బోనగిరి ప్రభాకర్ ఒక ప్రక టనలో తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణ పాఠం చెప్పాలన్నారు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశాలకు లక్కీడ్రా

సిద్దిపేట అర్బన్, మార్చి 15 : జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల కోసం హైద రాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్, రామం తపూర్‌లో ఫస్ట్ క్లాస్‌లో ప్రవేశం కోసం మొత్తం 15 దరఖాస్తులు రాగా.. శుక్ర వారం కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీశారు. ఈ మేరకు వచ్చిన దర ఖాస్తుల్లో ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

సిద్దిపేట అర్బన్, మార్చి 15 : తెలంగాణ గురుకుల మహిళా కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరం ప్రవేశం కోసం విద్యార్థి నులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శుక్రవారం కలెక్ట రేట్‌లో నమూనా దరఖాస్తు గోడ పత్రా లను కలెక్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త కె.నిర్మల, కళాశాల ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బెజ్జంకి, మార్చి 15: మండల కేంద్రంతో పాటు, గాగిల్లాపూర్, దాచారం, బేగంపేట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. గాగి ల్లాపూర్‌లో సీసీ రోడ్డు, ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో సైన్స్‌ల్యాబ్ నిర్మాణ పనులు, మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సమీపంలో అభివృద్ధి పనులు, బేగంపేటలో వాటర్ ట్యాంకు నిర్మాణ పను లకు శంకుస్థాపన చేయగా, దాచారంలో వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్య క్షుడు రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట స్వచ్ఛబడిలో ఇన్నోవేషన్ యాత్ర సభ్యులు

ఇన్నోవేషన్ యాత్ర సభ్యుల పర్యటన

సిద్దిపేట, మార్చి 15: రాష్ట్రంలో చేపట్టిన ఐదు రోజుల ఇన్నోవేషన్ యాత్రలో భాగం గా సిద్దిపేట పట్టణంలో ఇన్నోవేషన్ యాత్ర సభ్యులు శుక్రవారం పర్యటించారు.సిద్దిపేట పట్టణంలోని స్వచ్ఛ బడిని వారు సందర్శిం చారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ ర్వాల్, సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి సిద్దిపేటలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆవిష్కరణల గురించి తెలి పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ రాష్ట్రం లోనే ఆదర్శమన్నారు. వార్డు కౌన్సిలర్ దీప్తి, ఏసీఐసీ సీఈవో అనీ, కాకతీయ సాండ్ బాక్స్ ప్రతినిధి ఇబాద్, టీఎస్ఐసీ అధికారి రమేశ్, నవం ఫౌండేషన్ ప్రతినిధి శ్రావణ్, బాలవికాస ప్రతినిధులు, ఆయా కళాశాలల విద్యార్థులు, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మల్లికార్జున్, సిద్దిపేట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వనిత, మాధవి పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో కలకలం

మిరుదొడ్డి, మార్చి 15: మిరుదొడ్డిలో పిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. శుక్రవారం టౌన్‌లో సుమారు 45 ఏండ్లు ఉన్న ఓ మహిళా అనుమానాస్పదంగా తిరుగుతూ రెండో వార్డులోని ఓ అబ్బాయిని పలక రించింది. గ్రామస్తులు మహిళ తీరుపై అను మానంతో ప్రశ్నించి పోలీసులకు సమా చారం అందించారు. దీంతో మహిళను అదు పులోని తీసుకొని విచారణ జరిపి వివరాలు వెల్లడించారు. మిరుదొడ్డి మండలం కాసులా బాద్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు బాల సంత ముత్తయ్య, యాదమ్మ శుక్రవారం గొడవ పడ్డారు. తొగుట మండలంలోని గుడికందులకు (తల్లిగారి ఇంటికి) మిరుదొడ్డి మీదుగా యాదమ్మ వెళ్తుతున్నది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న యాదమ్మ మిరుదొ డ్డిలో ఓ పిల్లవాడిని పలకరించడంతో ఆమెను గ్రామస్తులు పోలీసులకు అప్పగిం చారు. విచారణ జరిపిన పోలీసులు యాద మ్మను భర్త ముత్తయ్యకు అప్పగించారు.

యాదమ్మను పీఎస్‌కు తరలిస్తున్న పోలీసులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

బెజ్జంకి, మార్చి 15: పౌష్టికాహారంతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీ లింగాల నిర్మల అన్నారు. మండల కేంద్రమైన బెజ్జంకిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ వేడుకలను శుక్ర వారం నిర్వహించారు. అనంతరం చిన్నారు లకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం, పిల్లలకు సమూహిక అక్షరాభ్యాసం నిర్వహిం చారు. కార్యక్రమంలో సీడీపీవో జయమ్మ, ఎంపీటీసీ శారద, సూపర్‌వైజర్లు నాగరాణి, కవిత, రేణుక, సూజత, కోఆర్డినేటర్ కిరణ్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సులోజన, ఏఎన్‌ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్లు జయలక్ష్మి, భూదేవి, కనకలక్ష్మి, జమున, కవిత తదిత రులు పాల్గొన్నారు.

దుబ్బాక ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో

దుబ్బాక టౌన్, మార్చి 15: మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డుతో పాటు మండ లంలోని రామక్కపేటలో పోషణ్‌పక్ష సమావే శాన్ని బ్లాక్ కోఆర్డినేటర్ శ్యామ్‌సన్ ప్రారంభిం చారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, కనకయ్య, పెంటమ్మ, అధికారులు వెంకటప్రసాద్, సూపర్‌వైజర్ స్వరూప, ఏఎన్‌ఎం పుష్ప తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఎంపీపీ నిర్మల, సీడీపీవో జయమ్మ

వార్డుల అభివృద్ధికి కృషి

గజ్వేల్, మార్చి 15: మున్సిపల్ పరిధి లోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా నని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని నాలుగో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన వార్డుల అభ్యు న్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్య క్రమంలో కమిషనర్ నర్సయ్య, కౌన్సిలర్ అర్చనాశివకుమార్, నాయకులు మామిడి సురేశ్, నాగరాజు, గణేశ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

పార్లమెంట్ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

దుబ్బాక టౌన్, మార్చి 15: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల సిబ్బం దికి, పోలీస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించారు. సహా య రిటర్నింగ్ అధికారి గరిమాఅగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దుబ్బాక శాసనసభ పరిధిలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని కోరా రు. కార్యక్రమంలో దుబ్బాక తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, పోలీస్ నోడల్ అధికారి కమలా కర్, దుబ్బాక, తొగుట ఎస్సైలు, దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధి అవకాశాలపై నైపుణ్యం పెంచుకోవాలి

సిద్దిపేట టౌన్, మార్చి 15: ఉద్యోగ అవకాశాల కోసం విద్యా ర్థులు నైపుణ్యం పెంచు కోవాలని సిద్దిపేట ప్రభు త్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ప్రసాద్ సూచించారు. కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల సమా వేశ మందిరంలో ఉద్యోగావకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. అంతర్జా తీయ స్థాయిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవసరమైన నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని ముఖ్య వక్త సుద్దాల ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యా పకులు సుదర్శనం, అయోధ్యరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్న వక్త ప్రభాకర్

నాసిరకం ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 15: నాసి రకం ఎరువులు విక్రయిస్తే ఫర్టిలైజర్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసా యశాఖ అధికారి(డీఏవో) శివప్రసాద్ తెలి పారు. శుక్రవారం మద్దూరు, ధూళిమిట్ట మండలాల పరిధిలోని మద్దూరు, వల్లంపట్ల, బైరాన్‌పల్లి, మర్మాముల గ్రామాల్లోని ఫర్టిలై జర్ షాపులను ఆయన తనిఖీ చేసి ఎరువుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని వరి పొలాలను సంద ర్శించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్ర మంలో ఏవో రామకృష్ణ, ఏఈవోలు రాకేశ్, అఖిల్, కల్పన, రాధిక, అనూష, రైతులు తది తరులు పాల్గొన్నారు.

వరికి బదులు మొక్కజొన్న సాగు చేయాలి

చేర్యాల, మార్చి 15 : వరి పంటకి ప్రత్యా మ్నాయంగా రైతులు మొక్కజొన్న సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొంద వచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్ర సాద్ సూచించారు. మండలంలోని దానంప ల్లిలో వరి, మొక్కజొన్న పంటలను శుక్ర వారం ఆయన సందర్శించారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.